CIN No. : L24230TG1995PLC020093
CONCORD DRUGS LIMITED
Regd. Office & Factory : Survey No. 249, Brahmanapally Village, Hayathnagar Mandal, R.R. Dist. - 501 511. (T.S) INDIA.
Admin Office : 3-11-451, L B Nagar, Hyderabad - 500074
E-mail : concorddrugsltd@gmail.com Ph.No : +91 9052779505 Website : www.concorddrugs.in

To,

Date: 04.12.2023

BSE Limited
P.J. Towers, Dalal Street,
Mumbai-400001

Dear Sir/ Madam,

**Sub: Newspaper Publication of Un-audited Financial Results for Quarter ended 30.09.2023**

**Ref: scrip code: 538965**

With reference to the subject cited, please find enclosed newspaper clippings as per Regulation 47(1)(b) read with Schedule III of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, published in Financial Express (English) and Praja Sakti (Telugu) on Tuesday, the 18th November, 2023 in respect of unaudited financial results for quarter ended 30.09.2023.

This is for the information and records of the Exchange, please.

Thanking you.

Yours sincerely,
For Concord Drugs Limited

S. Nagi Reddy
Chairman &Managing Director
DIN: 01764665

Concord Drugs Limited * Hyderabad *

SEELAM NAGI REDDY
Digitally signed by SEELAM NAGI REDDY
Date: 2023.12.05 02:18:00 +05'30'

Encl. as above

## డిసెంబర్ 17న ఎన్‌టిఆర్ ట్రస్ట్ మెరిట్ స్కాలర్‌షిప్ టెస్ట్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రతిభ గల విద్యార్థినులకు ఎన్‌టిఆర్ ట్రస్ట్ మెరిట్ స్కాలర్‌షిప్ టెస్ట్ డిసెంబర్ 17న పరీక్ష నిర్వహించనున్నట్లు ఎన్‌టిఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి తెలిపారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన మొదటి 25 మంది బాలికలకు ఎన్‌టిఆర్ విద్యాసంస్థల ద్వారా ఉపకారవేతనం అందజేయనున్నారు. మొదటి పది ర్యాంకులు పొందిన బాలికలకు నెలకు రూ.ఐదు వేలు చొప్పున, తరువాతి 15 ర్యాంకులు పొందిన బాలికలకు నెలకు రూ.మూడు వేలు చొప్పున ఇంటర్ పూర్తి చేసే వరకు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని 10వ తరగతి చదువుతున్న బాలికలందరూ వినియోగించుకోవాలని భువనేశ్వరి సూచించారు. ఆసక్తి గల విద్యార్థినులు ట్రస్ట్ వెబ్‌సైట్‌లో నవంబర్ 18వ తేదీ నుంచి డిసెంబర్ 15వ తేదీ వరకు నమోదు చేసుకోవచ్చని శుక్రవారం విడుదలచేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

## టూరిజం ఎండి మనోహర్‌పై ఇసి వేటు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ స్టేట్ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ (టిఎస్‌టిడిసి) మేనేజింగ్ డైరెక్టర్ బోయినపల్లి మనోహర్ రావుపై ఎన్నికల సంఘం వేటు వేసింది. టూరిజం శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ వెంట అక్టోబర్ 15,16 తేదీల్లో తిరుమల పర్యటనకు వెళ్లారని రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్‌కు అందిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపి కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదిక పంపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా మంత్రులకు గాని ఇతర ప్రజా ప్రతినిధులకు గాని ప్రోటోకాల్ పాటించాల్సిన అవసరం లేదని, మంత్రి వెంట నిబంధనలకు విరుద్ధంగా తిరుపతికి వెళ్లారని ఆయన నివేదికలో పేర్కొన్నారు. మనోహర్ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన కేంద్ర ఎన్నికల సంఘం సస్పెన్షన్ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. అధికారులు నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.



## ఇందిరమ్మ రాజ్యంతోనే పేదలకు న్యాయం

- ఇచ్చిన మాటలు బిఆర్‌ఎస్ నిలబెట్టుకోలేదు
- టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఇందిరమ్మ రాజ్యంతోనే పేదలకు న్యాయం జరుగుతుందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో బిఆర్‌ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుండా అనే విషయం ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో రేవంత్‌రెడ్డి పర్యటించారు. బోంరాస్‌పేట్, దుద్యాల, కొత్తపల్లి మండల కేంద్రాల్లో మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డితో కలిసి కార్నర్ మీటింగ్‌లకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి, ఎస్‌సి, ఎస్‌టిలకు ఇళ్ల పట్టాలు, భూముల పట్టాలు ఇందిరమ్మ రాజ్యంలోనే ఇచ్చామన్నారు. ఈ ప్రాంతంలో రోడ్లు వేసింది తానేనని గుర్తుచేశారు. మహంతిపూర్ వాగు వచ్చిందంటే మనిషికి ఏదైనా కష్టం వచ్చినా దాటలేని పరిస్థితి ఉండేదన్నారు. ముదిరాజులకు కమ్యూనిటీ భవనం, దళితులకు భూములు, పాఠశాల భవనాలు నిర్మించినట్టు తెలిపారు.

కెటిఆర్ కొడంగల్‌ను దత్తత తీసుకుంటానని మాట ఇచ్చారని గుర్తు చేశారు. కొడంగల్‌లో బిఆర్‌ఎస్ చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. వికారాబాద్ కృష్ణా రైల్వే లైన్ ఎన్నో రోజుల నుంచి పెండింగ్‌లో ఉందన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. బంగారు తెలంగాణ చేశా అని కెసిఆర్ చెప్తున్నాడని ఎవరికైనా మహిళలకు పది తులాల బంగారం అయినా ఇచ్చాడా అని ప్రశ్నించారు, బంగారు తెలంగాణ కాదు కదా భార్య మెడలో తాళి అమ్ముకునే పరిస్థితి దాపురించిందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు. అధికారంలోకి రాగానే మేనిఫెస్టోను తప్పకుండా అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు నరసింహ, రామచంద్రారెడ్డి, రమేష్, వెంకట్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే..

# పదేళ్ల కష్టం బుడిదలోపోసిన పన్నీరే..

- ఆగం కావొద్దు.. ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి
- తలసరి ఆదాయంలో తెలంగాణ నెంబర్ వన్
- ప్రజాశీర్వాద సభల్లో ముఖ్యమంత్రి కెసిఆర్



బహిరంగ సభలో మాట్లాడుతున్న కెసిఆర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

'అభ్యర్థి గుణగణాలు, ఆయన మనకు ఏం చేశాడు. గెలిస్తే ఏం చేస్తాడో చూడాలే. అంతకంటే ముఖ్యంగా ఆయన వెనుక ఉన్న పార్టీ చరిత్రనూ మననం చేసుకోవాలే. 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణను అధోగతిపాలు చేసిన చరిత్ర మరువలేనిది. అటువంటిది రాష్ట్రం వచ్చాక ప్రజల ఆశీర్వాదంతో పదేళ్లలో అన్ని రంగాల్లో తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టిన చరిత్ర బిఆర్‌ఎస్‌ది. దేశంలోనే తలసరి ఆదాయంలో నెంబర్‌వన్‌గా నిలిచినం. తలసరి విద్యుత్ వినియోగంలోనూ అగ్రగామిగా ఉన్నాం. అటువంటిది.. ఎవరో ఏమో చెప్పారని మోసపోయి ఓట్లేస్తే పదేళ్లలో కష్టపడి నిర్మించుకున్న తెలంగాణ ప్రగతి బుడిదలో పోసిన పన్నీరే అవుతుంది. ఆ మోసకారి కాంగ్రెస్‌ను నమ్మి ఓట్లేస్తే వైకుంఠం ఆటలో పెద్దపాము మింగినట్టే అవుతది..' అని ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. శుక్రవారం కరీంనరగ్ జిల్లా చొప్పదండి, కరీంనగర్, హుజూరాబాద్, వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గాల్లో నిర్వహించిన ప్రజాఆశీర్వాద సభల్లో ప్రసంగించారు.

ఒకప్పటి కాంగ్రెస్ పాలనలో తాగు, సాగునీళ్లు లేవని, కరెంటు లేదని, ఎటుచూసినా బీడుపడ్డ భూములు, బొందల గడ్డల్లా మారిన గ్రామాలతో తెలంగాణ అల్లాడిపోయిందన్నారు. ఇదే కరీంనగర్ జిల్లా చొప్పదండిలోని రామచంద్రాపూర్ సర్పంచ్ తిరుపతి సాగునీటి కోసం బోర్లు వేసి వేసి చివరకు అక్కడే ప్రాణాలు విడిచిన ఉదంతం ఇప్పటికీ తన కండ్లలో మెదలాడుతుందంటూ భావోద్వేగానికి గురయ్యారు. రాష్ట్రం వచ్చిన తొలినాళ్లలో నిపుణులతో నాలుగు నెలలు సుదీర్ఘంగా చర్చించి రాష్ట్ర ప్రగతికి బలమైన పునాదులు వేసుకున్నామని తెలిపారు. ఇప్పుడు 24గంటల కరెంటు, సాగు, తాగునీరు అందిస్తూ.. ఎటు చూసినా పచ్చని పైర్లతో తెలంగాణను సస్యశ్యామలం చేసుకున్నామని తెలిపారు. ధరణితో రైతులకు పైరవీకారుల, దళారుల బెడద తప్పిందన్నారు. ధరణి రికార్డుల ఆధారంగా పైసాపొల్లుపోకుండా ఎకరాకు రూ.పది వేలు రైతుబంధు వేస్తున్నామని చెప్పారు. రాబోయే రోజుల్లో రూ.16 వేలు చేస్తామని హామీ ఇచ్చారు. చనిపోయిన ప్రతి రైతు కుటుంబానికీ రూ.ఐదు లక్షల సాయం పారదర్శకంగా అందించగలుగుతున్నామని వివరించారు. ప్రతి గింజను కొని ఐదారు రోజుల్లోనే నేరుగా రైతుల ఖాతాల్లోనే డబ్బులు జమ చేస్తున్నామని చెప్పారు. ఇదంతా కళ్ల ముందు కనిపిస్తున్న సత్యాలని అన్నారు. అలాంటిది కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని బంగాళఖాతంలో కలుపుతామని, దాన్ని స్థానంలో భూమాత పేరుతో కొత్తది తీసుకొస్తామని చెబుతుండటం విడ్డూరంగా ఉందన్నారు. అటు బిజెపి కూడా రాష్ట్ర ప్రగతి గురించి మాట్లాడకుండా మతపిచ్చితో పబ్బం గడుపుకోవాలని చూస్తోందన్నారు. కేంద్రంలోని నరేంద్రమోడీ రాష్ట్రానికి ఏమీ ఇవ్వకుండా మొండి చేయే చూపిందన్నారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో చూసిన దారిద్ర్యం, బిజెపి వ్యవహరిస్తున్న తీరును గుర్తు చేసుకుంటూ ఈ పదేళ్ల కాలంలో బిఆర్‌ఎస్ చూసిన ప్రగతిని ప్రతి గ్రామంలోనూ చర్చించుకోవాలని కోరారు.

**తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్సే**

పరకాలలో జరిగిన సభలో కెసిఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాంతానికి ద్రోహం చేసింది కాంగ్రెస్సేనని, ప్రజలు ఈ విషయం గమనించాలని కోరారు. 2004లో తమతో పొత్తుపెట్టుకొని రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలోకి వచ్చిన అనంతరం మళ్లీ తెలంగాణకు కాంగ్రెస్ ద్రోహం చేసిందన్నారు. కెసిఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో నేను ఆమరణ దీక్షకు దిగితేనే తెలంగాణ వచ్చిందన్నారు. కంటి వెలుగు ద్వారా రాష్ట్రంలో మూడు కోట్ల మందికి కంటి పరీక్షలు చేయించి 80 లక్షల మందికి కంటి అద్దాలు ఇచ్చామని తెలిపారు. రైతు బంధు రూ.16 వేలు పెంచే బిఆర్‌ఎస్ కావాలా? రైతు బంధు తీసేసే కాంగ్రెస్ కావాలా? ప్రజలు ఆలోచన చేయాలన్నారు. పరకాలలో అడిషనల్ కోర్టును పెట్టించే ప్రయత్నం చేస్తామన్నారు. పరకాల అభివృద్ధి కావాలంటే చల్ల ధర్మారెడ్డిని గెలిపించాలన్నారు.



విజయశాంతిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఖర్గే

### కాంగ్రెస్‌లో చేరిన

## రాములమ్మ, మందా జగన్నాథం

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

బిజెపి సీనియర్ నేత విజయశాంతి, బిఆర్‌ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ మందా జగన్నాథం కాంగ్రెస్‌లో చేరారు. ఖర్గే సమక్షంలో శుక్రవారం విజయశాంతి కాంగ్రెస్‌లో చేరారు.

గాంధీభవన్‌లో మందా జగన్నాథం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే, సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కర్ణాటక మంత్రి బోసు రాజు, ఎఐసిసి నేత కొప్పుల రాజు, కుసుమకుమార్ తదితరులు ఉన్నారు.

## చట్ట సభల్లో కమ్యూనిస్టులు లేనిలోటు స్పష్టం

- ప్రజాసమస్యలపై పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి
- పిఎన్‌ఎం పాటల సిడి ఆవిష్కరణలో ఎస్ వీరయ్య

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

శాసనసభలో గత ఐదేళ్లలో కమ్యూనిస్టులు లేని లోటు స్పష్టంగా కనిపించిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. చట్టసభల్లో ఆర్థిక ప్రయోజనాలు, అధికార దాహం కోసం అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యులు పరస్పరం తిట్లు, శాపనార్థాలు పెట్టుకుంటున్నారని, ప్రజల సమస్యలపై చర్చే సరిగా ఉండట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎంబి భవన్‌లో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో రూపొందించిన ఎన్నికల ప్రచార పాటల సిడిని ఆయనతో పాటు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి జ్యోతి, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు పి ఆనంద్, రాష్ట్ర కార్యదర్శి కట్ట నర్సింహ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్య స్ఫూర్తి లోపించిందని వాపోయారు. రాజ్యాంగపరంగా కొన్ని బిల్లులను ప్రవేశపెట్టాలి, ఆమోదించుకోవాలి కాబట్టి శాసనసభ సమావేశాలు పెడుతున్నట్టు ఉందన్నారు. రాజ్యాంగ నిర్దేశాలే లేకుంటే ఈ మాత్రమూ సభలను పెట్టేవారు కాదని విమర్శించారు. ఒకప్పుడు 30-40 రోజులు జరిగే బడ్జెట్ సమావేశాలను ఇప్పుడు నాలుగైదు రోజుల్లోనే ముగించేస్తున్న తీరును ఎత్తిచూపారు. ఇలాంటి పరిస్థితి పోవాలన్నా, ప్రజా సమస్యలపై గళం విప్పాలన్నా శాసనసభకు కమ్యూనిస్టులను గెలిపించి పంపాలని ప్రజలను కోరారు. ప్రజా సమస్యలపై పోరాడటంతో ఎర్రజెండానే ముందుంటుందని, ఎవ్వరు పోరాడినా వారికి అండగా ఉండేది ఆ జెండానే అని చెప్పారు. కమ్యూనిస్టేతర పార్టీలు ప్రజాసమస్యలపై పోరాడిందీ లేదని, పోరాడుతున్న పేదలకు అండగా నిలిచిందీ లేదని అన్నారు. ఇలాంటి విషయాలను సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో ప్రజానాట్యమండలి పాటల సిడిని తేవడం మంచి పరిణామమని, ఆ పాటలు ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రత్యేకతను సంతరించుకున్నాయని చెప్పారు. ఈ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థుల సుత్తీకొడవలి నక్షత్రం గుర్తుపై ఓటేసి ప్రజలు గెలిపించాలని పిలుపునిచ్చారు.

## వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల సమన్వయంతో పంటలను రక్షించాలి

- నష్టాన్ని అంచనావేసి పరిహారం చెల్లించాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని డిమాండ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో వరి పంట కోత దశలో నీరు లేక ఎండిపోవడంతో రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతున్నదని సిపిఎం రాష్ట్ర కమిటీ తెలిపింది. మరోవైపు పత్తి, మొక్కజొన్న పంటలకు క్రిమీకీటకాలు సోకడంతో లక్షల ఎకరాల్లో నష్టం వాటిల్లుతున్నదని ఆందోళన వ్యక్తం చేసింది. వ్యవసాయ, ఇరిగేషన్ శాఖలు సమన్వయం చేసుకుని ఉన్న నీటిని వినియోగించి పంటలను రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వర్షాభావం వల్ల వరినాట్లతో పాటు ఇతర మెట్టపంటలు ఆలస్యంగా వేయడంతో మరో 15 రోజుల్లో చేతికి వస్తుందని పేర్కొన్నారు. ఈదశలో వరికిపాలు పట్టే దశలో నీళ్లు లేకపోవడంతో కంకులు తాలుగా మారుతున్నదని తెలిపారు. దీనికితోడు పత్తి, మొక్కజొన్నలకు తెగులు సోకడంతో దిగుబడులు తగ్గుతున్నాయని వివరించారు. సాగునీటి కోసం వైరా, జూరాల ప్రాజెక్టుల కింద రైతులు ఆందోళనలు చేస్తున్నారని గుర్తుచేశారు. ఈ ఏడాది వానాకాలం జూన్‌లో 44 శాతం వర్షపాతం తక్కువ పడిందని తెలిపారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల్లో తక్కువ నీరు మాత్రమే ఉందని పేర్కొన్నారు. అయినా సాగర్‌లో 510 అడుగుల వరకు నీటిని వినియోగించే అవకాశముందని తెలిపారు. శ్రీరాంసాగర్ ఎడమ కాలువ పంటలకు నీరు ఇవ్వడమేగాక ఆలేరు రిజర్వాయర్ ద్వారా వైరా రిజర్వాయర్‌కు నీటిని అందించి పంటలను కాపాడొచ్చని సూచించారు. జూరాల ప్రాజెక్టు చివరి ఆయకట్టు భూములకు సాగునీరు ఇచ్చే అవకాశముందని పేర్కొన్నారు. శ్రీరాంసాగర్ కాకతీయ కాలువ రెండో దశకు ఒకసారి మాత్రమే పంటలకు నీరు ఇచ్చారని గుర్తు చేశారు. కాళేశ్వరం దెబ్బతినడంతో మిడ్‌మానేరు, లోయర్ మానేర్‌లకు నీరు రావడం తగ్గిందని వివరించారు. లోయర్ మానేరు నీరు కరీంనగర్ వరకే పరిమితమైందని తెలిపారు. ఇరిగేషన్ శాఖ గానీ, వ్యవసాయశాఖ గానీ నీటిని సరఫరా చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని విమర్శించారు.

**గతేడాది రూ.పది వేల పరిహారం ఇంకా చెల్లించలేదు**

గత రెండేండ్లుగా అధిక వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్నాయని తమ్మినేని తెలిపారు. ఈ ఏడాది వర్షాభావం వల్ల పంటలు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఏటా రూ.నాలుగు వేల కోట్ల పంటలకు నష్టం వాటిల్లుతున్నట్టు గణాంకాలు చెప్తున్నాయని వివరించారు. గతేడాది ఎకరాకు రూ.పది వేల పరిహారం ఇస్తానంటూ సిఎం కెసిఆర్ ప్రకటించినా ఇంతవరకు చెల్లించలేదని పేర్కొన్నారు. చివరికి 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు కూడా రైతులకు పంపిణీ చేయలేదని తెలిపారు. కరువు, వరదల నష్టాలతోపాటు క్రిమికీటకాల దాడుల వల్ల నష్టపోయిన రైతులకు గత తొమ్మిదేండ్లలో ఏనాడూ తగిన పరిహారం లభించలేదని విమర్శించారు. ఎండిపోయిన, నష్టపోయిన పంటల గణాంకాలను సేకరించి జరిగిన నష్టానికి ప్రభుత్వం తక్షణమే పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

## బిజెపి డకౌట్.. కాంగ్రెస్‌కు డిపాజిట్ గల్లంతు

- రోడ్‌షోలో మంత్రి హరీశ్‌రావు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో



రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

ఎన్నికల్లో బిజెపి డకౌట్ అవుతుంది.. కాంగ్రెస్‌కు డిపాజిట్లు దక్కవని మంత్రి హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం మర్కుక్, జగదేవపూర్‌లో నిర్వహించిన రోడ్‌షోలో మంత్రి ప్రసంగించారు. బిఆర్‌ఎస్‌పై బూతులు మాట్లాడుతున్న వాళ్లకు 30న పోలింగ్ బూత్‌లలో బిఆర్‌ఎస్‌కు ఓటు వేసి బుద్ధి చెప్పాలన్నారు. బిజెపి, కాంగ్రెస్ వాళ్లను గెలిపిస్తే సిఎం కెసిఆర్ హయాంలో వేసిన రోడ్లు, నిర్మించిన భవనాలకు రంగులేయడానికి కూడా పనికిరారని ఎద్దేవా చేశారు. రానున్న రోజుల్లో సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా అర్హులైన పేద మహిళలకు ప్రతి నెలా రూ. మూడు వేలు ఇవ్వనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది రైతులకు బీమా పథకం ద్వారా లబ్ది చేకూరుతుందన్నారు. కరోనా కష్టకాలంలో మీ వెంట నడిచిన నాయకులు గులాబీ నాయకులని చెప్పారు. ఏ ఒక్క నాయకుడూ ప్రజలను పలకరించిన పాపాన పోలేదని, ఎన్నికలు రాగానే వచ్చి హామీలు ఇవ్వడం సిగ్గుచేటని విమర్శించారు. ఆ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అమలు చేయని పథకాలు తెలంగాణలో ఎలా నెరవేరుస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్ భూంరెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలే ఎజెండా

- రోడ్‌షోలు, బైక్‌ర్యాలీలు
- జనం కోసం జనం మధ్యకు
- ఊపందుకున్న సిపిఎం అభ్యర్థుల ప్రచారం



ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

"సుందరయ్యా.. ఓ సుందరయ్యా.. నీలాంటి నేతలు మాకేందరయ్యా.. సోషలిజం ఈ దేశం తలనిమిరినప్పుడు ఏ మబ్బుల తేరుమీదో వచ్చి చూడు" మార్క్సిస్టు వ్యవస్థాపకులు పుచ్చలపల్లి సుందరయ్య గురించి ప్రముఖ రచయిత, కవి, జర్నలిస్టు దేవిప్రియ రాసిన ఈ చరణాలు ఇప్పటికీ జనం నోళ్లల్లో నానుతూనే ఉంటాయి. ఆ మహానాయకుని వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని సిపిఎం తాజా అసెంబ్లీ ఎన్నికల్లో నిలిచిన సంగతి తెలిసిందే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా విధానాలను ప్రశ్నిస్తూ ప్రచారంలో ముందుకెళుతున్నారు. ప్రత్యామ్నాయ మ్యానిఫెస్టోతో జనంలోకి దూసుకుపోతున్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో 2290 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. సిపిఎం నుంచి 19 మంది ఎన్నికల గోదాలోకి దిగారు.

**జోరుగా జనంలోకి..**

బిఆర్‌ఎస్, కాంగ్రెస్, బిజెపి విధానాలతో జరిగే నష్టాలను ప్రజలకు వివరిస్తూ సిపిఎం ప్రచారానికి శ్రీకారం చుట్టింది. పాలేరు నుంచి మిర్యాలగూడ దాకా , సంగారెడ్డి నుంచి మధిర వరకు అన్ని నియోజకవర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. పార్టీకి చెందిన కీలకనేతలు ఇప్పటికే ప్రచారంలో పాల్గొంటున్నారు. సిపిఎం అభ్యర్థుల ప్రచారానికి గ్రామాల్లో విశేష స్పందన కనిపిస్తోంది. పార్టీ అభ్యర్థులు, నేతలు ఆయా జిల్లాలు, మండలాలు, గ్రామాల్లో నెలకొన్న స్థానిక సమస్యలను ప్రసంగాల ద్వారా చర్చనీయాంశం చేస్తున్నారు. ఏజెండాగా మారుస్తున్నారు. ప్రదర్శనలు, రోడ్‌షోలు, బైక్ ర్యాలీలు చేపడుతున్నారు. ఇంటింటి ప్రచారం సైతం నిర్వహిస్తున్నారు. ఎక్కడ చూసినా ఎర్రజెండాలే కనిపిస్తున్నాయి. కార్నర్ మీటింగ్‌లు సైతం చోటుచేసుకుంటున్నాయి. కళాజాతాలతో హడావిడి భారీగా పెరిగింది. పిఎన్‌ఎం కళాకారులు పార్టీ ప్రజా ఉద్యమాల విప్లవగీతాలను పాడుతూ ప్రజలను సమీకరిస్తున్నారు. ప్రచారంలో కార్మికులు, వ్యవసాయ, రైతు కుటుంబాలు, శ్రామిక, ఆశాలు, ఎఎన్‌ఎంలు, వృత్తిదారులు పాల్గొంటున్నారు. ఉపాధి హామీ కూలీలు, అసంఘటిత రంగ కార్మికులు సైతం ఉత్సాహంగా ప్రచారంలోకి వస్తున్నారు.

**అఖిల భారత నేతలు సైతం..**

ఇదిలావుండగా పార్టీ అఖిలభారత నాయకులు సైతం ఎన్నికల ప్రచార సమయంలోకి దిగనున్నారు.

ఈ నెల 25 నుంచి 27 వరకు పార్టీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరీ, 24 ఉంచి 26 వరకు త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్‌సర్కార్, 25 నుంచి 28 వరకు పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకారత్, 24న పొలిట్‌బ్యూరో సభ్యురాలు సుభాషిణి అలీ, 20న పొలిట్‌బ్యూరోసభ్యులు, మాజీ ఎంపి విజయరాఘవన్, 19న పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు రాష్ట్రంలోని ఆయా నియోజకవర్గాల్లో ప్రచారానికి వస్తున్నారు.

IN THE COURT OF II ND SMALL CAUSES
AT CHENNAI
MCOP NO. 5416/2022

S. Venkatesan
S/o Sensaya & Others
...Petitioners
-Vs-
Karantoth Kiran
S/o K. Lachu & Another
...Respondents

To
1. Karantoth Kiran, S/o K. Lachu, No. H.NO.1-153, Rangapur, Manchal Mandal, K.V. Rangareddy, Telangana- 501508.
Sir,

Please take notice that the above matter was filed by Mr.Venkatesan and others against you for claiming compensation and the said matter was came up on 09.08.2023, before the Hon'ble II Small Causes Court at Chennai. The Hon'ble Court ordered us to issue Paper Publication to the 1 st Respondent on or before 27.11.2023. The above matter posted on 27.11.2023 for your appearance. Residing at No. H. NO. 1-153, Rangapur, Manchal Mandal, K.V.Rangareddy, Telangana – 501 508.

You are hereby requested to appear in the above matter on 27.11.2023 at 10.30am in person or through Advocate before the Hon'ble Court II Small Causes Court at Chennai. Failing which the matter will be decided in your absence.

Yours,
Counsel for Petitioners
(N.Siva & S.Suresh Manickam)
Mobile: 6381040314

- కాంట్రాక్ట్ పారామెడికల్ సిబ్బంది రెగ్యులరైజేషన్
- జిఒ 142 అమలు నిలిపివేత
- ఎఎన్‌ఎంలకు వెయిటేజీ 30 మార్కులకు పెంపు
- ఇదీ తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ పోరాట విజయాలు

## పోరాటాలతోనే హాస్పిటల్ వర్కర్ల జీతాల పెంపు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వైద్యారోగ్యరంగం రాష్ట్రంలో రెండో అతి పెద్ద రంగం. ఆ శాఖలో అనేక విభాగాలుండి, పలు పథకాలు అమలవుతున్నాయి. ఈ శాఖ పరిధిలో లక్ష మంది వరకు ఉద్యోగులుండగా, ఇందులో 50 వేల మందికి పైగా కాంట్రాక్ట్, పొరుగుసేవల ప్రాతిపదికన, ఇతర పేర్లతో విధులు నిర్వహిస్తున్నవారున్నారు. రాష్ట్రంలో దాదాపు 4,778 సబ్ సెంటర్లు, ఇందులో 3,206 పల్లె దవాఖానాలు, 885 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఎనిమిది జిల్లా ఆస్పత్రులు, 21 మెడికల్ కాలేజీలు, 500 బస్తీ దవాఖానాలు ఉన్నాయి. ఇవి గాక 104, 108, 102, టీశాక్స్‌తో పాటు నేషనల్ హెల్త్ మిషన్ తదితర పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయి. రెగ్యులర్ పోస్టులు పెద్ద ఎత్తున ఖాళీ ఉండటంతో తాత్కాలిక ప్రాతిపదికన పేరుతో పని చేస్తున్న సిబ్బందిపై ఏళ్ల తరబడి పని భారం పెరుగుతూనే ఉంది. వైద్యారోగ్యరంగంలో ప్రయివేటీకరణ పెద్ద ఎత్తున వచ్చినా... ఇప్పటికీ గ్రామీణులు, పేదలు పెద్ద సంఖ్యలో ప్రజా వైద్యారోగ్య వ్యవస్థపైనే ఆధారపడుతుండటం గమనార్హం. జాతీయ స్థాయిలో అనేక కొలమానాల్లో వైద్యారోగ్యశాఖ అగ్రగామిగా, ముందు వరసలో నిలవడానికి ఉద్యోగుల కృషి ప్రధాన కారణం. మాతా, శిశు మరణాలు తగ్గింపు మొదలు ఆస్పత్రుల్లో డెలవరీలు పెరగడంలో ప్రజలకు వీరిచ్చే ప్రేరణ ఎంతో దోహదం చేస్తోంది.

సేవలు ఘనంగా అందిస్తున్న సిబ్బంది మాత్రం నిరంతరం తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోరాడుతూనే ఉన్నారు. కేడర్ల వారీగా ఆయా సమస్యలు, ఉమ్మడి సమస్యల సాధన కోసం తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (టియుఎంహెచ్ఇయు - సిఐటియు అనుబంధం) ప్రణాళికాబద్ధమైన పోరాటాన్ని కొనసాగిస్తూ ఇప్పటికే కొన్ని విజయాలను సాధించింది. డిమాండ్ల సాధనలో భాగంగా పోరాటంలో ఒంటరిగానూ, అవసరమైన సందర్భాల్లో ఇతర సంఘాలతో కలిసి జెఎసిగానూ పోరాటం చేసింది. వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, ప్రసూతి సెలవులు, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, ఖాళీల భర్తీ వరకు ప్రతి సమస్యపై ఆ శాఖలో, ఉద్యోగుల్లో తనదైన ముద్రను వేసింది.

ఆస్పత్రుల్లో పని చేసే వర్కర్లకు కేవలం రూ.ఆరు వేల నుంచి రూ.పది వేల వరకే చెల్లించడాన్ని యూనియన్ వ్యతిరేకించింది. జిఒ 60ని అమలు చేయించి రూ.16,500 వేతనం ఉత్తర్వులు జారీ చేయించింది. ఆ శాఖలో 1,336 మంది కాంట్రాక్ట్ పారామెడికల్ సిబ్బంది పర్మినెంట్ అయ్యారు.

కాంట్రాక్ట్ రెండో ఎఎన్‌ఎంలతో పాటు ఇతర ఎఎన్‌ఎంలను క్రమబద్ధీకరించాలని చేసిన పోరాటం పాక్షిక విజయాలను నమోదు చేసుకుంది. సమ్మె కాలపు జీతాలతో పాటు పరీక్షలో సర్వీస్ వెయిటేజీని 20 మార్కుల నుంచి 30 మార్కులకు పెంపు, ఎఎన్‌ఎంల సమస్య పరిష్కారం కోసం ఐఎఎస్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు (ఆ కమిటీ 104 ఉద్యోగుల సమస్యలనూ పరిశీలిస్తామని చెప్పింది.), 104 ఉద్యోగులకు సంవత్సర కాలపు బడ్జెట్ మంజూరు కావడంలో పోరాట పాత్రను విస్మరించలేం. ఆరోగ్యశ్రీ ఉద్యోగుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించి సమస్యల పరిష్కారం కోసం హామీ పొందారు. ఈలోపు ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో హామీ వరకూ వచ్చి ఆగిపోయింది. శాఖలో హేతుబద్ధీకరణ కోసం వేసిన జిఒ 142ను యూనియన్ నిర్ద్వందంగా వ్యతిరేకిస్తూ పోరాటానికి పిలుపునిచ్చింది. ఇతర సంఘాలతో కలిసి జెఎసి పోరాటానికి దిగడంతో ఆ జిఒ అమలు వాయిదా వేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యారోగ్యశాఖకు తగినంత బడ్జెట్ కేటాయించకపోవడం, సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా కేంద్రం ఆ అంశాన్ని పూర్తిగా రాష్ట్రానికే వదిలేయడంతో ఉద్యోగులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. ఉద్యోగులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం కొనసాగించాలని యూనియన్ నిర్ణయించింది.

**లక్ష్యం చేరేవరకు పోరాటం....**

గత ఐదేండ్లుగా యూనియన్ సాగించిన పోరాటాల్లో కొన్ని విజయతీరాలను ముద్దాడాయి. మరి కొన్ని పాక్షికంగా విజయం సాధించాయి. మరి కొన్ని డిమాండ్లు సాధించే సమయానికి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈలోపు కొత్త సమస్యలు రావడంతో ఉద్యోగులకు అన్యాయం జరగకుండా యూనియన్ వాటి కోసం ఉద్యమాన్ని మొదలెట్టింది.ఇంకా పలు సమస్యలు పరిష్కారం కావాల్సి ఉంది.ఉద్యోగుల డిమాండ్లు సాధించాల్సి ఉంది. ఇందు కోసం మరో పోరాటం చేయకతప్పని పరిస్థితి. అందుకే లక్ష్యం చేరే వరకు పోరాటం కొనసాగిస్తామని ఆ యూనియన్ గౌరవాధ్యక్షులు భూపాల్, ప్రధాన కార్యదర్శి కె.యాదానాయక్ తెలిపారు.

**CONCORD DRUGS LIMITED**
Regd. Office:Survey No.249, Brahmanapally Village, Hayatnagar Mandal-501511 Telangana
Contact no.: +91 9052779505, Email Id: info.:csconcorddrugs@gmail.com, Website: www. concorddrugs.in

EXTRACT OF THE UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND HALF YEAR ENDED 30.09.2023

| S. No. | Particulars | STANDALONE Quarter Ended 30-09-2023 (Unaudited) | STANDALONE Half year ended 30-09-2023 (Unaudited) | STANDALONE Quarter Ended 30-09-2022 (Unaudited) | CONSOLIDATED Quarter Ended 30-09-2023 (Unaudited) | CONSOLIDATED Half year ended 30-09-2023 (Unaudited) | CONSOLIDATED Quarter Ended 30-09-2022 (Unaudited) |
|---|---|---|---|---|---|---|---|
| 1. | Total Income from Operations | 739.045 | 1617.885 | 1371.65 | 739.045 | 1617.885 | 1371.65 |
| 2. | Total Expenses | 662.806 | 1478.658 | 1347.76 | 662.806 | 1478.658 | 1347.76 |
| 3. | Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/ or extraordinary items) | 76.239 | 139.227 | 23.89 | 76.239 | 139.227 | 23.89 |
| 4. | Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/ or extraordinary items) | 76.239 | 139.227 | 23.89 | 76.239 | 139.227 | 23.89 |
| 5. | Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/ or extraordinary items) | 52.625 | 101.285 | 18.146 | 52.625 | 101.285 | 18.146 |
| 6. | Total Comprehensive Income for the period [Comprising Profit/ (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)] | 52.625 | 101.285 | 18.146 | 52.625 | 101.285 | 18.146 |
| 7. | Paid up Equity Share Capital (Face Value INR 10/- each) | 931.550 | 931.550 | 874.38 | 931.550 | 931.550 | 874.38 |
| 8. | Earnings Per Share (for continuing and discontinued operations) - 1. Basic: 2. Diluted: | 0.560<br>0.560 | 1.090<br>1.090 | 0.21<br>0.21 | 0.560<br>0.560 | 1.090<br>1.090 | 0.21<br>0.21 |

Note: 1. The above Financial results as recommended by the Audit Committee were considered and approved by the Board of Directors at their meeting held on 14.11.2023.
2. The above is an extract of the detailed format of Quarterly Financial Results filed with the Stock Exchange under Regulation 33 of the SEBI (Listing Obligation and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Financial Results along with Limited Review Report are available on the website of the Stock Exchange and the listed entity.
3. #-Exceptional and/or extraordinary items adjusted in the Statement of Profit and Loss in accordance with Ind-AS Rules / AS Rules, whichever is applicable.
4. The Consolidated financial results for the quarter ended 30.09.2022 are pertaining to Concord Drugs Limited only as Proton Remedies Private Limited became subsidiary on 31.03.2023 only.

Place: Hyderabad
Date:14.11.2023

For Concord Drugs Limited
Sd/- S. Nagi Reddy, Chairman & Managing Director, DIN: 01764665